# 18

# కృతఘ్నుడైన రాజు

## యూదా రాజైన యెహోయాషు

## (2 రాజులు 12)

యెహోయాషు (ఇతడు "యోవాషుగా" కూడ పిలువబడ్డాడు 2 రాజులు 12:19), యూదా యొక్క ఎనిమిదవ పాలకుడు,[1] అదృష్టవంతుడు. బాలుడుగా ఉన్నప్పుడు రాణియైన అతల్యా అహజ్యా కుమారుల నందరిని చంపుతున్నప్పుడు (2 రాజులు 11:2) అతని అత్తయైన యెహోషెబ అతనిని మరణము నుండి కాపాడినది. అతడు హంతకురాలైన తన అవ్వనుండి ఆరు సంవత్సరములు మందిరములో దాచబడ్డాడు (11:2, 3).[2] ఏడు సంవత్సరములప్పుడు, యాజకుడైన యెహోయాదా రాజకీయాధికారమును కూలద్రోసి అతనిని రాజును చేసాడు (12:1; చూడు 11:4-12). అప్పుడతనిని యెహోయాదా నడిపించాడు, "యాజకుడైన యెహోయాదా తనకు బుద్ధినేర్పువాడై యుండు దినములన్నిటిలో యెహోవా దృష్టికి అనుకూలముగానే ప్రవర్తించెను" (12:2).[3] కాబట్టి యెహోయాషు ప్రభుత్వ పాలనను తన చేతులలోనికి తీసుకొన్నప్పుడు, అతనికివ్వబడిన నీతియుక్తమైన ఆజ్ఞల కొరకు, అతని జీవితం సింహాసనం విషయంలో అతడు యెహోషెబకు, యెహోయాదాకు ఋణపడియున్నాడు.

మొదటలో యెహోయాషు తనను పెంచుతున్న వారిపట్ల తన విశ్వాసతను నిరూపించాడు. "అతని దినములన్నిటిలో యెహోవా దృష్టికి అనుకూలముగా ప్రవర్తించెను" (12:2), "ఉన్నత స్థలములను" తీసివేయుట తప్ప (12:3). రాజుగా అతని మొదటి పని మందిరమునకు మరమత్తులు చేయుట. లేఖనాలు మనకు "యెహోవా మందిరమును బాగుచేయవలెనని యోవాషునకు తాత్పర్యము పుట్టెను" (2 దినవృత్తాంతములు 24:4) అని చెబుతున్నాయి. తత్ఫలితంగా ధనము పోగుచేసి మందిర మరమత్తులకు వాడాలని ఆజ్ఞ ఇచ్చాడు (2 రాజులు 12:4, 5). అయినప్పటికి, సంవత్సరములు గడచిన తరువాత కూడ పని చేయించబడలేదు, తాను ఆజ్ఞ ఇచ్చినప్పటికి మందిరము ఇంకా బాగుచేయించబడనందుకు యాజకులను పిలిపించి లెక్క అడిగాడు (12:6-8). మరొక క్రొత్త ప్రణాళిక రూపొందించబడినది; చందాలు మందిరములోని పెట్టెలో వేయాలి. పెట్టెలు నిండినప్పుడు వారు వాటిని బయటకు తీస్తారు (12:9, 10). ఈసారి డబ్బులు పనివారికి ఇవ్వబడినవి (12:11, 12). యూదా నాయకులు, "... ఆ ద్రవ్యము అప్పగింత పెట్టుకొనిన వారు నమ్మకస్తులని వారి చేత లెక్క అడుగలేదు" (12:15). చివరకు "ఈలాగు పనివారు పని జరిగించి పూర్తిగా చేసిరి; వారు దేవుని మందిరమును దాని యదాస్థితికి తెచ్చే దాని బలపరచిరి" (2 దినవృత్తాంతములు 24:13). ఆ విషయంలో తనను రక్షించుటకు, రాజును చేయుటకు మరియు దేవుని మార్గములు అతనికి నేర్పుటకు చేసిన ప్రయత్నములలో అతడు యోగ్యముగా కనిపించాడు.

అయినప్పటికి, యెహోయాషు పాలన సంతోషంగా ముగియలేదు. తన జీవితాన్ని

సింహాసనాన్ని అప్పగించుకొన్న యెహోయాదా బ్రతికి ఉన్నంతవరకు, యెహోయాషు దేవునికి విశ్వాస పాత్రుడుగా ఉన్నాడు. తరువాత మనం, "యెహోయాదా చనిపోయిన తరువాత యూదా అధిపతులు వచ్చి రాజునకు నమస్కరింపగా రాజు వారి మాటకు సమ్మతించెను" (2 దినవృత్తాంతములు 24:17) అని చదువుతాము. యెహోయాదా మరణానికి ముందు రాజు యెహోయాదా మాట విన్నాడు; తరువాత చెడు ఆలోచనకర్తల సలహాను పాటించాడు. దాని ఫలితం, "జనులు తమ పితరుల దేవుడైన యెహోవా మందిరమును విడచి, దేవతాస్తంభములను, విగ్రహములకును పూజ చేసిరి" (24:18). సిరియనులతో సమాధానాన్ని కొను యెహోయాషు ప్రయత్నములకు బదులు (2 రాజులు 12:17, 18) దేవుడు సిరియా రాజును యూదాపై దండెత్తుటకు అనుమతించెను. వాస్తవానికి, శ్రేష్ఠమైన యూదా సైనికులను ఓడించుటకు, యూదా నాయకులనేకులను చంపుటకు (చివరకు రాజైన యోవాషును గాయపరచుటకు) మరియు గొప్ప దోపుడు సొమ్ము సిరియాకు తీసుకొని పోవుటకు దేవుడు సిరియా సైనికులను బలపరిచాడు (2 దినవృత్తాంతములు 24:23, 24).

అయినప్పటికి, యెహోయాషు గొప్ప పాపము 2 దినవృత్తాంతములు 24:20, 21లో తెలియబడినది:

> అప్పుడు దేవుని ఆత్మ యాజకుడగు యెహోయాదా కుమారుడైన జెకర్యా మీదికి రాగా అతడు జనుల యెదుట నిలువబడి – మీరెందుకు యెహోవా ఆజ్ఞను మీరుచున్నారు? మీరు వర్ధిల్లరు; మీరు యెహోవాను విసర్జించితిరి గనుక ఆయన మిమ్మును విసర్జించి యున్నాడని దేవుడు సెలవిచ్చుచున్నాడు అనెను. అందుకు వారతని మీద కుట్ర చేసి, *రాజు మాటను బట్టి* యెహోవా మందిరపు ఆవరణ లోపల రాళ్ళు రువ్వి అతని చావగొట్టిరి. (నొక్కి చెప్పింది నాది.)

రాజు మాటను బట్టి ప్రజలు యెహోయాదా కుమారుని రాళ్ళతో కొట్టి చంపారు! యెహోయాదా కుమారుని హత్యకు యెహోయాషు అంగీకరించాడు – ఎవరైతే తనను రాజును చేసారో, ఎవరైతే ఆయనకు సలహాలిస్తూ బోధకుడుగా ఉన్నాడో అతని కుమారుని చంపించాడు! ఏమి కృతఘ్నత! యెహోయాషు కృతఘ్నుడైన రాజు! అతని కృతఘ్నత అతనిని భయంకరమైన పాపం చేసేలా చేసింది.

ఆ పాపమునకు మూల్యం చెల్లించాడు: యెహోయాదా కుమారుని అతడు చంపినట్లే, అతని సేవకులు యెహోయాషును రాజకీయ హత్య చేసాడు, మరియు అతడు రాజుల సమాధులలో పాతిపెట్టబడుటకు అనుమతింపబడలేదు (2 దినవృత్తాంతములు 24:25). ఎంత విచారం!

## మన కొరకు పాఠాలు

### కృతఘ్నత అను పాపమును గూర్చి జాగ్రత్తగా ఉండు

ఎంత తరచుగా మనం కృతఘ్నత కనుబరుస్తూ ఉంటాము? మనము యేసు ద్వారా బోధింపబడి, కాపాడబడి, రక్షింపబడ్డాము. కొన్నిసార్లు మనం ఆయనకు విరోధమయ్యి, ఆయనను మరల సిలువ వేస్తాము (హెబ్రీయులకు 6:4–6). కృతఘ్నత వలన పుట్టిన

యెహోయాషు యొక్క పాపాము శిక్షింపబడినట్లే, ఎవరైనా యేసు వైపు తమ వీపులను త్రిప్పినట్లయితే అలాగే శిక్షింపడతారు.

---

సూచనలు

[1]యెహోయాషు యూదాను క్రీ.పూ. 835–796 మధ్య పాలించాడు. అతల్యా ఏడవ రాణిగా లెక్కింపబడితే, అతడు యూదాకు ఎనిమిదవ పాలకుడు. [2]"అతల్యా బయలు ఆరాధికులుగా, మందిరములో ప్రవేశింపదు గనుక." పిల్లవాడిని మందిరములో దాచుట మనేది తెలివిగల పని. "ఆమె చూడని చివరి ప్రదేశమదే" (Gene Cloer, "Joash: A Picture of the Power of Influence," in "Kings of Judah," *Truth for Today* [January 2005]: 21). [3]బహుశా, యెహోయాషు సింహాసనంపై ఉన్న ప్రారంభ కాలములో వాస్తవంగా యెహోయాదా రాజుగా యువరాజు ద్వారా అనుసరింపబడునట్లు తిరుగలేని సలహాలిస్తూ సేవ జేస్తున్నాడు.